
# కొత్తూరు సుబ్బరాయుని దర్శించుకున్న

# పలువురు ప్రముఖులు..!







**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్. కొత్తూరు. ఆగస్టు 17**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము ను శ్రావణమాసం ను పురస్కరించుకొని పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. కర్నూలు జిల్లా జడ్జి కుటుంబ సభ్యులు పి.వి హరినాథ్, పి. కమలాదేవి, కూతురు ప్రణమ్య. కర్నూలు జిల్లా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్. నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు. పాణ్యం ఎమ్మెల్యే కుమారుడు గౌరు జనార్దన్ రెడ్డి లు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం. రామక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం పోలీసులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.